

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 16 మార్చి 2023

రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక, అసమర్థపాలన

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక, అసమర్థపాలన కొనసాగుతుందని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆరోపించారు.తప్పు చేసిన వాళ్లను వదిలి టీఎస్పీఎస్సీ ఎదుట ఆందోళన చేస్తున్న బీజేవైఎం కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిని వదిలేసి,న్యాయం కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు.ఈ సమావేశంలో బీజేవైఎం నాయకులు నారాయణదాసు నాగరాజు, కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన జటంగి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం బుధవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కిలోల బియ్యం, నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చౌగాని యాదగిరి, రైతు కోఆర్డినేటర్ జటంగి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి,శ్రీనివాస్, వెంకన్న, సైదులు, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, సింహాద్రి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్యయాత్రను జయప్రదం చేయండి



- పోస్టర్ ఆవిష్కరణలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 17 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మూడు జాతాలను ఏర్పాటు చేసి యాత్రలు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 17న వరంగల్లో ప్రారంభయే జన చైతన్య యాత్ర ఈనెల 25, 26, 27 తేదీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ ప్రాంతాలలో ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాదాన్ని, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రజా సంపదను ప్రజలకు వివరించి చైతన్య పర్చునున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలనే టార్గెట్ చేసి బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. దేశంలో ఒకే మతం, ఒకే కులం, ఒకే పార్టీ, ఒకే విధానం ఉండాలని మోడీ కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నాడన్నారు. తమ మాట వినని రాజకీయ నాయకులను ఈడీ, సీబీఐల పేరిట దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారం వస్తే అరాచక పాలన సాగుతుందని, బీజేపీని అడ్డుకున్నందుకే కమ్యూనిస్టు పార్టీలు ఐక్య ఉద్యమాలు చేస్తున్నాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో నిత్యవసర ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలు బతకలేనంత పరిస్థితి తీసుకొచ్చారని వాపోయారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ యాత్రను అన్ని వర్గాలు ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర, మూడవత్ రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వినోద్‌నాయక్, పాదురి శశిధరరెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, ఆయూబ్, సత్యనారాయణరావు, వెంకటరెడ్డి, గోవర్ధన, వెంకటరెడ్డి, అప్పారావు, పాతని శ్రీనివాస్, నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఈనెల 17 నుంచి 29 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి,మాలోతు వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లుట్ల సైదులు, రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ పతాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ / నార్కట్‌పల్లి : (?) బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 17 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. మోడీ, అమిత్‌షాల నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు.దేశమంటే అంబానీ, అధానీల తొత్తుగా బీజేపీ ప్రభుత్వం మార్చివేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నూనెల ధరలు మూడు రెట్లు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని పేర్కొన్నారు.ఒకే భాష పేరుతో హిందీ, సంస్కృతాన్ని ప్రజలపై రుద్దుతున్నారన్నారు.విద్యలో జ్యోతిష్యాన్ని ,సంస్కృతాన్ని పాఠంశాలుగా మార్చారని తెలిపారు.రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతున్నారని విమర్శించారు.ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చి వేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. తినే తిండిపై,వేసుకునే బట్టలపై ఆధిపత్యం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని బీజేపీ కలలు కంటుందని, ఆ కలలను కల్లోలు చేసే సత్తా రాష్ట్రంలో కమ్యూనిస్టులకు ఉందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జన చైతన్యయాత్ర రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు.అందులో భాగంగా మార్చి 25వ తేదీన జన చైతన్యయాత్ర సూర్యాపేట జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు.ఈ సందర్భంగా కోదాడ,హుజూర్‌నగర్ ,నేరేడుచర్ల పట్టణ కేంద్రాల్లో భారీ సభలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ సభలకు బీజేపీయేతర శక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి,ఎల్గూరి గోవింద్, జిల్లాపల్లి నర్సింహారావు, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, చిన్నపంగనర్సయ్య, నాయకులు వజ్జె శ్రీనివాస్, వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రోల్డ్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని రోల్డ్ మోడల్‌గా గుర్తిస్తున్నాయని ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకి పంజాబ్ ,ఢిల్లీ ముఖ్యమంత్రులు అభినందిస్తున్నారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఢిల్లీలో సైతం ప్రారంభించారన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలవడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ సెలవు దినాలు కాక ఇప్పటివరకు 95 రోజులు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్నారన్నారు. మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నానన్నారు. 4 వేల132 మంది ఆలేరు పట్టణంలో కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. 1006 మందికి రీడింగ్ గ్లాస్ ఇచ్చినట్టు తెలిపారు. ఇతరులకు ప్రత్యేకమైన కళ్ళజోళ్ళు 442 మందిని గుర్తించి ఆర్డర్ చేయడం జరిగిందన్నారు.కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గ్రంథాలయాల డైరెక్టర్ ఆడే బాలస్వామి, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, వడ్ల నవ్య శోభన్ బాబు ,కోటగిరి ఆంజనేయులు, పూల శ్రవణ్, జింకల రామకృష్ణ , పత్తి వెంకటేశ్, దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

- జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో వేడుకల కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ మహిళ లేనిదే సృష్టి లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో వున్నారన్నారు. ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ముఖ్యమంత్రి చట్ట సభలలో సీట్లు పెంచి మహిళలకు మూడవ వంతు రిజర్వేషన్ కల్పించాలని సూచించారని, రానున్న కాలంలో మూడవ వంతు మహిళా బిల్లు వస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. షీ టీమ్స్, మహిళా కళా బృందాలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆటల, పాటల పోటీలలో గెలుపొందిన మహిళలకు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్మన్లు చిట్టిప్రోలు విజయలక్ష్మి తీపిరెడ్డి సావిత్రి, ఎంపిపిలు నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, కన్నెబోయిన జ్యోతి, టండా మంగమ్మ, కోట పుష్పలత, పైళ్ల ఇందిర, జడ్పీ ఫ్లోర్ లీడర్ నగేష్, జడ్పిటిసిలు గోలి ప్రణీత, తోటకూర అనూరాధ, బీరు మల్లయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా సహకార అధికారి పరిమళ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ అధికారి నీలిమ, జిల్లా పశు సంవర్ధక అధికారి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు, సూపరింటెండెంట్ శశికళ, సోమేశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ పాదయాత్రను వేములపల్లి మండలం మొలకపట్నం గ్రామంలో బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడెం నియోజకవర్గం పాదయాత్ర ప్రారంభమైంది. 15 నుండి 25వ తేదీ వరకు ఈ యాత్ర కొనసాగుతుంది. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో వేలాది మంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో 25 తీర్మానాలు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశామని తెలిపారు. ఆ తర్వాత మునుగోడు ఎన్నికల సందర్భంగా పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ తాము పెట్టిన కొన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని, తద్వారా సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు, తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. నల్లగొండ జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాముల నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య, అచ్చాలు, సీనియర్ నాయకులు అబ్బగాని బిక్షం, జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, మక్తాల లింగస్వామి, జెర్రీ పోతుల ధనుంజయగౌడ్, నర్సింగ్, సైదులు, బొడ్డు లక్ష్మి, కాసాని సత్తయ్య, భూపతి శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు అంజయ్య, కర్నాటి లక్ష్మయ్య, బొమ్మగాని శ్రీను, పందుల సైదులు, పందుల బిక్షం ,పందుల జానకి రాములు, సత్యం, సైదమ్మ, సావిత్రమ్మ, ఎల్లమ్మ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నాతి భూస్వామి యాదయ్య ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నాతి భూస్వామి యాదయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం నుండి వారి స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు తుమ్మల వీరారెడ్డి పాల్గొని ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. నాతి యాదయ్య చిన్నప్పటి నుండి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ప్రజా కళాకారుడిగా పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేస్తుండేవారన్నారు. నాటకాలు వేస్తూ భూసామీ పాత్ర వేసి తన పేరే భూస్వామిగా మారిందని తెలిపారు. అలాంటి కళాకారుడు మరణించడం ఆయన కుటుంబానికి, పార్టీకి తీరని లోటన్నారు. ప్రజా సమస్యలపై పనిచేస్తూ వారి ఆశయాలను ముందు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాతి విజయ్ లింగస్వామి, సుందరయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు నెలికంటి నరసింహ, సురకంటి రాంరెడ్డి, అరూరి షంబయ్య, గ్రామ కార్యదర్శి పంది నరేష్, దేశ బోయిన లింగస్వామి, ఎల్లంల బసవయ్య, దేశ బోయిన నరసింహ, అరూరి దుర్గయ్య, అరూరి నరసింహ గడ్డం నర్సిరెడ్డి, గోలి నరసింహ, దాసరి భిక్షం, ఉంగరాల వెంకట, గాంధీ, ఇంజమూరి సంజీవ, మంకాల ముత్యాలు, గోలి యాదయ్య, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు బొంతల సాయిప్రసాద్‌రెడ్డి, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి స్థలసేకరణ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిధిలోని కోటపాడు, శెట్టిగూడెం గ్రామంలో పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ బుధవారం సందర్శించారు.మన ఊరు-మన బడి పథకం కింద కోటపాడు పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం రూ.99లక్షలు మంజూరు కాగా ఈ సందర్భంగా స్థల సేకరణ చేశారు.అనంతరం శెట్టిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన పథకాన్ని, తొలిమెట్టు పథకాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ మనోహర్, ఎంఈఓ ధారాసింగ్, ఏఈ బాబురావు,సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ వరికుప్పల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి పరీక్ష

- 732 మంది విద్యార్థుల గైర్హాజరు
- ఆలస్యంగా వచ్చి వెనుదిరిగిన విద్యార్థులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 47 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షకు జనరల్ విద్యార్థులు 14079 మంది, ఒకేషనల్ 1783 మంది విద్యార్థులు మొత్తం 15,862 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 15,130 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 732 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో 551 మంది జనరల్ విద్యార్థులు, 181 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ...

నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు. తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ ఉన్నారు. అనంతరం డీఐఈఓ దస్రునాయక్ దేవరకొండ రోడ్డులోని కేపీఎం ఒకేషనల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.



నిమిషం నిబంధన అమలు...

ఇంటర్మీడియట్ పరీక్షలకు నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. అందుకు సంబంధించి ఆదేశాలను జారీ చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా విద్యార్థుల గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైన ఎవరిని పరీక్ష హాల్లోకి అనుమతించేది లేదని పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి నిమిషం ఆలస్యంగా ముగ్గురు విద్యార్థులు రాగా అధికారులులోనికి అనుమతించలేదు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి కూడా ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో వారిని కూడా అధికారులు పరీక్షకు అనుమతించలేదు. చేసేదేమీ లేక విద్యార్థులు వెనుతిరిగారు. ఇప్పటికైనా విద్యార్థులు తమ, తమ ప్రరిక్షా కేంద్రాలకు గంట ముందుకానే చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని అధికారులు పేర్కొంటున్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి రాధికకు అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన రూ 1,25,000 ఎల్‌ఓసీ పత్రాన్ని కుటుంబ సభ్యులకు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, నడుంపల్లి నరేష్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేదల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 58, 59 జీవో కింద లబ్ధిదారులకు 49 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పేదల సంక్షేమానికి కేసీఆర్ కట్టుబడి ఉన్నాడని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజల మనలను పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, తాసిల్దార్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

తరిగిపోని ఇంధన వనరులపై దృష్టి సారించాలి

- వనరులను కాపాడుకోవడం మన బాధ్యత
- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సాంప్రదాయ ఇంధన వనరులకు బదులుగా తరిగిపోని ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన నీరు, గాలి, సూర్య రశ్మి, సముద్రపు తరంగాల శక్తి, భూతాపశక్తి, జీవశక్తి వంటి వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2023 సందర్భంగా స్వచ్ఛమైన ఇంధన పరివర్తన ద్వారా వినియోగదారులకు సాధికారత కల్పించడం అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మానవ జీవన విధానంలో వేగం, విజ్ఞానం పెరిగిందన్నారు. ఇంధనాలు అమూల్యమైనవని, ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యతని తెలిపారు. ఆధునిక సాంకేతికత రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న నేటి కాలంలో కరెంటు లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టం అన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు క్రిష్టోఫర్ మాట్లాడుతూ వినియోగదారులకు సరైన మార్గాన్ని చూపాల్సిన అవసరం వినియోగదారుల రక్షణ సంఘాల సభ్యులపై ఉందని అన్నారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు రసీదు, గ్యారెంటీ, నాణ్యత ప్రమాణాలు విధిగా పరిశీలించి కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు పొందిన రసీదును వస్తు సేవలలో పొందే హక్కు అన్నారు. విద్యుత్తు, ఎల్ఐసి లాంటి సంస్థలలో కూడా ప్రజలు తమ హక్కులను తెలుసుకోలేకపోతున్నారని అందుకోసం వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో సంప్రదించి సరైన సమాచారాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్‌టీఓ సురేష్‌రెడ్డి, వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు హిమగిరి, జిల్లా వినియోగ దారుల సమాచార సంఘం నాయకులు గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

గంట నర్సిరెడ్డి మృతి సమాజానికి తీరనిలోటు

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



గంట నర్సిరెడ్డి మరణం సమాజానికి తీరనిలోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన యూటీఎఫ్ సీనియర్ నాయకుడు గంట నర్సిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి ఎంతో సేవ చేశారని, వారితో తనకున్న సాహిత్యాన్ని, సంఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడం వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాన్ని వ్యతిరేకించడమే గంట నర్సిరెడ్డి ఆశయ సాధన అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జగదీశ్ చంద్ర, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, జూన్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, పౌరస్ స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్‌చారి, అరుణలు ,శేఖర్‌రెడ్డి మోడల్ స్కూల్ జిల్లా అధ్యక్షుడు విజయేందర్, అరుణ, సిహెచ్.రామలింగయ్య, నరసింహ, రమాదేవి, వెంకన్న మురళయ్య గంట నర్సిరెడ్డితో పనిచేసిన సంఘ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికే ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, ఈ చలో ఢిల్లీకి రైతాంగం, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రచార జీపు జాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ ప్రచార క్యాంపెయిన్ గ్రామస్థాయి వరకు తీసుకుపోవాలని అందుకోసం గ్రామ జనరల్ బాడీలు, సభలు, సమావేశాలు, జీపు జాతాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, గోస్కొండ నరసింహ, కొమ్ము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ పై అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ పంచాయతీలో స్వచ భారత్ మిషన్ ఫేస్ -2 ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై ప్రజలకు సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి విజయకుమార్ బుధవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్లాన్ తయారు చేయడం, గ్రామంలోని ప్రజలకి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎమ్ టీమ్ సభ్యులు, గ్రామ పాలక వర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ



కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించే కార్మిక, కర్షక సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ పట్టణ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పేదవాడికి గృహ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వాలు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన వార్డులలో విస్తృతంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక సంఘర్ష ర్యాలీలో వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పట్టణ నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, గడ్డం రాములు, దండేపల్లి యాదయ్య, విష్ణుమూర్తి, పాక మల్లయ్య, కంచర్ల రామకృష్ణారెడ్డి, పజ్జూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



6వ రోజుకు చేరిన నాటికపోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పోటీలు బుధవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ పోటీలను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడంబై రామానుజచార్యులు, రాష్ట్ర నాటక సమాజలసమాఖ్య ఉపాధ్యక్షులు గుంటి పిచ్చయ్య, మాజీ కౌన్సిలర్ పశ్య శ్రీనివాస్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. కాటన్ కాల్ థియేటర్ హైదరాబాద్ వారిచే పెట్రోమాక్స్ పంచాయతీ" సాంఘిక నాటిక, లలిత కళా సమితి కర్నూలు వారిచే శ్రీకృష్ణ కమలపాలిక" పద్య నాటకం ప్రదర్శించారు ఈ పోటీలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళామండలి అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, పులి కృష్ణమూర్తి, రామావతారం, మామిడాల ఉపేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ను నెలాఖరులోగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యాసంగి సీజన్ 2021-22కు సంబంధించి సీఎంఆర్ డెలివరీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని మిల్లర్‌లు, ఎఫ్‌సీఐ అధికారులను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ పౌర సరఫరాల శాఖ, ఎఫ్‌సీఐ అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి నల్లగొండ పట్టణంలో ఎఫ్‌సీఐ గోదాం బఫర్ నిల్వ కేంద్రంను సందర్శించి ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం యాసంగి 2021-22 సీఎంఆర్ డెలివరీ, సీఎంఆర్ లారీల నుండి ఎఫ్‌సీఐ గోదాంలో అన్ లోడింగ్ సమస్యలపై చర్చించారు. యాసంగి 2021-22 సీజన్‌లో 2 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల లక్ష్యం కాగా ఒక లక్షా 93 వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీ చేయగా ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల డెలివరీ చేయవలసి ఉందని, 2023 మార్చి 31లోగా పూర్తి చేయాలని మిల్లర్‌లను, నెల చివర వరకు యాసంగి 2021-22 సీఎంఆర్ మాత్రమే తీసుకోవాలని ఎఫ్‌సీఐ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షులు యాధగిరి, రైస్ మిల్లర్ల అసోసి యేషన్ ప్రతినిధులు, ఎఫ్‌సీఐ అధికారులు ఉన్నారు.

టీఎస్‌పీఎస్సీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నర్థకం చేసిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఉదంతాన్ని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుధవారం టీఎస్‌పీఎస్సీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు చత్రపతి చౌహన్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల తరువాత ఆధార బాధరగా ఒకటే సారి 17 ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయగ నిరుద్యోగులు ఈ నోటిఫికేషన్లు చూసి లక్షల రూపాలు ఖర్చు చేసుకొని కోచింగులకు వెళుతూ ప్రిపేర్ అవుతుంటే ఒక్క సారిగా టీఎస్‌పీఎస్సీలో ప్రశ్న పత్రాల లీకేజీతో నిరుద్యోగులకి అన్యాయం జరిగిందన్నారు. వెంటనే టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్ రెడ్డిని తొలగించాలని హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, రోహిత్, గోపి, మురళీకృష్ణ, శ్రావణ, వెంకట్, హారతి, లయ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య తెలిపారు. బుధవారం నార్కట్‌పల్లి పట్టణంలో మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాథ్ సే హాథ్ జోడో పాద యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ప్రస్తుత పాలకులు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ, ప్రజాధనాన్ని దోచుకుంటూ, ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. హాథ్ సే హాథ్ జోడో పాద యాత్రలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మెడబోయిన నాగరాజ్, నార్కట్‌పల్లి టౌన్ ప్రెసిడెంట్ ప్రజ్ఞపురం సత్యనారాయణ, సీనియర్ నాయకులు వేముల సత్తయ్యగౌడ్, ఐతరజు వెంకన్న, షేక్ రఫీ, హుస్సేన్, వనమాల రమేష్ నేత, గుణగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

భీంరెడ్డి నర్సింహారెడ్డి జీవితం నేటి తరాలకు ఆదర్శం

- ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఎంసీపీఐ(యూ) పోలిట్బ్యూరో సభ్యులు అమరజీవి భీంరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వార్షికోత్సవాల ముగింపు సభ మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాలతో సుందరయ్య పార్క్ నుండి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. బీఎన్.రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడారు. బీఎన్ జన్మించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీఎన్ ఆశయాలను సాధించాలన్నారు. ఆయన కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం కోసం చిత్తశుద్ధితో పని చేయటం నేడు వామపక్ష, కమ్యూనిస్టు, బహుజన సామాజిక శక్తుల కర్తవ్యంగా ఉందన్నారు. అగ్రవర్ణ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బడుగు బలహీన వర్గాల కోసం తన కులం, తన ఆస్తిని, కుటుంబంను త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, కుంభం సుకన్య పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వసుకుల సైదక్క, జిల్లా సహాయ కార్యదర్శి వసుకుల గోపి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్‌కుమార్, పల్లె మురళి, నల్గొండ జిల్లా నాయకులు కాశీ, మోహన్‌నాయక్, విశాలాంధ్ర, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ నేర్పించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే

- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- చిట్యాలటౌన్



విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ.లక్ష్మీనారాయణ అన్నారు. చిట్యాల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలు బ్లో సోమ్ 2023 కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలకు సంస్కారం నేర్పడంలో అశ్రద్ధ చూపడం వల్ల తల్లిదండ్రులని వృద్ధాశ్రమంలో చేర్పించే దౌర్భాగ్యమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తులు ఇవ్వడం కన్నా, పిల్లలని దేశానికి మంచి సంపదగా అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు ఫేస్బుక్ కాదు చూసేది మీ ఫేసును బుక్కుల్లో రాయాలని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ఒక ఝాన్సీ లక్ష్మీబాయి ,సావిత్రిబాయి పూలే, భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ ,కొమరం భీం ,అంబేద్కర్ అలాంటి మేధావులని దేశానికి అందించే కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థులు తాము చదివే పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చే విధంగా వాళ్ళ సంతకాలు ఆటోగ్రాఫర్లుగా మారాలని ఆకాంక్షించారు. కులమతాలు లేని భారతదేశ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డు యాదగిరిగౌడ్, డైరెక్టర్ కే.శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పెద్ద చెరువు శిఖం బఫర్ జోన్లో రియల్ ఎస్టేట్ అనుమతులు రద్దు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌యాదవ్ డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని నార్కట్‌పల్లి తహసీల్దార్ పులి సైదులుకు బుధవారం వినతి పత్రాన్ని సమర్పచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని, చెరువు శిఖంన్ని కాపాడాలన్నారు. ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంపటి శ్రీనివాస్, దుబ్బ విగ్నేశ్వర్ తదితరులు ఉన్నారు.

మోడ్రన్ దోబీఘాట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-నల్లగొండ



మోడ్రన్ దోబీఘాట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రజకవృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం చెరుకు పెద్దులు అధ్యక్షతన దొడ్డికోమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 10 లక్షల మందికిపైగా రజకవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర వెనుకబాడి ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో రజకుల సంక్షేమానికి సంబంధించిన నిధుల కేటాయింపులో పూర్తి వివక్షత ప్రదర్శిస్తుందని విమర్శించారు. అత్యంత వెనుకబడి రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులకు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి రూ:5 లక్షల వరకు రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీ.వో నెంబర్ 94 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీలో నిర్మించనున్న మోడ్రన్ దోబీఘాట్లకు పూర్తిగా ఉచిత కరెంటు, స్థలాలు కేటాయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు విద్యుత్ ప్రమాదాల నుండి అందుకోవడానికి ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించాలన్నారు. 50 ఏండ్లు నిండిన వృత్తిదారులందరికీ వృద్ధాప్య పెన్షన్,మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల్లో ప్రత్యేక కోటా ఇవ్వాలని, రజక వృత్తిదారులపై జరుగుతున్న సామాజిక, దాడులు, దౌర్జన్యాలను నుండి రక్షణ కోసం సామాజిక భద్రత చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు మాట్లాడుతూ ఇండ్లు, స్థలాలు లేని రజకవృత్తిదారులకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రులు విద్యాసంస్థల్లో వృత్తి కాంట్రాక్టు రజక సొసైటీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళి, జిల్లా నాయకులు బండా శ్రీశైలం, పొదిలశ్రీనివాస్, ఆవనగంటి నరేష్,, దోండకోండ వెంకన్న, నాగిళ్ళ శంకర్, అక్కెనపల్లి సైదులు, చిక్కులు పాపులు, రుద్రరపు పెద్దలు, ఐతారాజు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నాలుగో విడత వేలం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నేటి నుండి ఈ నెల 18 వ తేది వరకు నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లోని 133 ఓపెన్ ప్లాట్ లు,253 పాక్షిక నిర్మాణ గృహాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఉదయాదిత్య భవన్, నల్గొండలో భౌతిక వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ప్లాట్ల వేలం నిర్వహించడం జరుగుతుందని, వేలంలో పాల్గొనదలచిన వారు వేలం పాట రోజున కూడ డీడీ తీసుకోవడం జరుగుతుందని వేలం లో పాల్గొన దలచిన వారు 10 వేల రూపాయల డీడీ జిల్లా కలెక్టర్ పేరున తీసి పాల్గొన వచ్చని తెలిపారు. డీటీసీపీ అనుమతి పొందిన ఈ లే అవుట్ లో ప్లాట్ గజానికి 6000 వేలు, పాక్షిక గృహ నిర్మాణ గృహాలకు నిర్మాణ దశలను బట్టి 6 వేల రూపాయల నుండి 10500 రూపాయల అప్ సెట్ ధర గా ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

శ్రీ శ్రీ చాంపులాల్ స్వామి జాతర వేలం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని పులితండా (గుడితండా)లో శ్రీశ్రీశ్రీ చాంపులాల్ జాతర ఏప్రిల్ 6,7 తేదీల యందు జాతర సందర్భంగా వ్యాపారులకు హక్కు నిమిత్తం సోమవారం వాయిదా పడిన తలనీలాల సేకరణ బహిరంగ వేలం బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.వట్టి ఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన జంపాల మల్లయ్య రూ.40 వేలకు బహిరంగవేలంలో పాట దక్కించు కున్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ వీరన్న,పంచాయతీ కార్య దర్శులు బొల్లంఅశోక్‌కుమార్, ఆది నారాయణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీకి ఘనసన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని 30 వ వార్డులో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గాంధీకి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం చేస్తూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పోరాడుతున్న జర్నలిస్ట్ గాంధీ మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మామిడి రామారావు, చలిగంటిరామారావు, చలి గంటి రాజయ్య, చలిగంటి లింగయ్య, చలిగంటి ప్రసాద్, చలిగంటి దామోదర్, గడియారం శ్రీను, శంకర్, రంగా, శివ, నాగరాజు పాల్గొన్నారు.





కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం మున్సి పాలిటీ పరిధిలోని 25వ వార్డు షాదీఖానాలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్ర మాన్ని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అంధత్వానికి గురైన, అన్ని ప్రాంతాల ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్న, ఏమి చేస్తున్న ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్య ఖర్చు లేకుండా అందు బాటులోకి తేవడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల నాగేశ్వరరావు, డాక్టర్ బంకావీరేంద్రనాథ్, లింగయ్య, ఏఎన్ఎం కల్పన, సాయిబిందు,కె.రాధ, వరమ్మ, భవాని, ఆర్పీ సునీత తదితరులు పాల్గొన్నారు.



జాతీయ హిందీ ప్రతిభ పరీక్షలో జయ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు భారతీయ సమతా హిందీ ప్రచార్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ హిందీ ప్రతిభా పరీక్షలో మూడు బంగారుపతకాలు, మూడు వెండి పతకాలను సాధించారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని ఎస్.అంజనా శ్రీ, 6 వ తరగతి విద్యార్థిని హీరాతన్వీర్, 8వ తరగతి విద్యార్థిని హర్షవర్ధిని,9 వ తరగతి విద్యార్థిని జి లోకేష్,10వ తరగతి విద్యార్థిని ఎమ్‌డి మోహిసిన్ పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పద్మ, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరువేణు తదితరులు పాల్గొన్నారు.



ప్రగతిలో శ్రీరామపట్టాభిషేకం

నవతెలంగాణ-నేరేడుచర్ల

పదో తరగతి తెలుగు సబ్జెక్టు పాఠాంశాలలో భాగమైన రామాయణం కథ సారాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా దృశ్య రూపంలో చూపించే ప్రయత్నంలో భాగంగా స్థానిక ప్రగతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శ్రీరామ పట్టాభి షేకం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రామాయణ ముఖ్యపాత్రులైన జనక మహారాజు దశరథ మహారాజు కౌసల్య కైకేయి శ్రీరాముడు లక్ష్మణుడు భరతుడు శత్రుఘ్నుడు హనుమ తదితర వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా రామాయణ సారాంశాన్ని ఒకే పాట రూపంలో నృత్యంలో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాలచైర్మెన్ కొప్పుల రంగారెడ్డి,కరస్పాండెంట్ కొప్పుల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రామాయణ సారాంశాన్ని తమ విద్యార్థులకు స్వయంగా స్క్రిప్ట్,సంభాషణలు తయారు చేసే నిజమైన శ్రీరామ పట్టాభిషేకాన్ని తలపించేలా చక్కటి ప్రదర్శన ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యం కోసం పాట చిత్రీకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతున్నా పేదలు పేదలుగానే మిగులుతున్నారని, ధనవంతుడు కోటీశ్వరులుగా మారుతున్నారని ప్రజా కళాకారుడు బాదే నర్సయ్య ఆరోపించారు.బుధవారం హుజూర్‌నగర్ ప్రాంతంలో ప్రజా చైతన్యం కోసం పాట చిత్రీకరణ సందర్భంగా ఆయన మాట్లాడారు.అద్దాల మేడలో నివసించేవారు కొందరైతే నిలువ నీడ లేకుండా రోడ్ల పక్కన గుడిసెలు వేసుకొని మరికొందరు నివసిస్తున్నారన్నారు.వీరి మధ్య దూరం పెరిగిపోవడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలేకారణమన్నారు.ప్రభుత్వాలు పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సభలలో, సమావేశాలలో చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం అమలుకావడం లేదన్నారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రజలలో మార్పు వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.ఆ మార్పు కోసం అణగారిన జాతుల వారంతా ఒక్కతాటి మీద నిలబడాలన్నారు.ఈ కార్యక్రమంలో బాదే అభినవ్, చైతన్య, సుగుణ, వెంకటేశ్వర్లు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ క్యాంపు పాఠశాలలో స్వయంపరిపాలన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్నెస్పీ ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ భూక్యా సైదానాయక్, మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి చదివితే భవిష్యత్‌లో అనేక విజయాలు వారి సొంతమవుతాయన్నారు.క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలన్నారు. బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణు,దాస్యం యతిపతిరావు, సీఆర్పీ సైదులు,ఉపాధ్యాయులు పుట్లిబేగం, శివయ్య,హైమావతి,రేపూరు శాంతి, అనిత, అరుణ, లక్ష్మీకాంత్, సుజాత, శివకుమారి పాల్గొన్నారు.

తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసిన యోధుడు బీఎన్

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసిన యోధుడు బీఎన్ రెడ్డి అని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు.మండలంలోని దాచారం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి శతదినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తుమ్మలపెన్‌పహాడ్ క్రాస్‌రోడ్‌లో బీఎన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.దాచారం గ్రామంలో బీఎన్ స్మారక గ్రంథాలయాన్ని ప్రారంభించారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. తెలంగాణ సమాజం స్వేచ్ఛ గా ఉందంటే దానికి కారణం బీఎన్ పోరాట ఫలితమేనన్నారు.వితంతువును వివాహమాడిన ఆదర్శమూర్తి భీమిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు.అంతా అభిమానంతో బీఎన్‌గా పిలుచుకునే భీమిరెడ్డి నర్సింహారెడ్డికి తెలంగాణ చరిత్రలో ప్రత్యేక పుట ఉందని గుర్తుచేశారు.విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మకు దన్నుగా నిలిచి తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రపంచానికి తెలిసే విధంగా మలుపు తిప్పిన వ్యూహకర్త బీఎన్‌రెడ్డి అన్నారు.ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం, స్ఫూర్తివంతం అన్నారు.రాజకీయంగా విభేదించినా బీఎన్‌ను అభిమానించే లక్షలాది మందిలో తానొక్కడినన్నారు.ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలకు గోదావరిజలాలు తీసుకురావాలనే ఆయన చిరకాలవాంఛను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.ప్రాజెక్టులకు బీఎన్ పేరు నామకరణం చేసే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వె.వెంకటేశ్వర్లు,ఎంపీపీ స్వర్ణలతచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండలఅధ్యక్షులు తూడి నర్సింహారావు, ప్రధానకార్యదర్శి బత్తులప్రసాద్, మాజీ ఎంపీపీ బ్రహ్మం, శిల్పి శ్రీనివాస్‌రెడ్డి, బీఎన్ కుమారుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక ఆదాయం

- జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్

నవతెలంగాణ-నూతనకల్

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన అధికారి బి.శ్రీధర్ తెలిపారు.బుధవారం మండలపరిధిలోని లింగంపల్లిలో రైతు పోనుగంటి జనార్దన్‌రావు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ తోటను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాల్గో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభమవు తుందన్నారు.ఎకరానికి 10 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు.మొదటి నాలుగేండ్లు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం మొక్కలు సరఫరా చేస్తుందన్నారు.డ్రిప్పుకు, ఎరువులకు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.డ్రిప్ కోసం ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ సన్న చిన్న కారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితీ ఇస్తుందన్నారు.ఎరువులు,అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగేండ్లురాయితీ వస్తుందన్నారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్‌ను సాగు చేసి అధిక ఆదాయం పొందాలన్నారు.ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఉద్యాన శాఖ అధికారి వి.స్రవంతి, రైతులు పోనుగంటి జనార్దన్‌రావు, కిరణ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులు మల్లేష్, మోహన్ పాల్గొన్నారు.



సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్

నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొయిళ్ల నవీన్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన మాట్లాడారు.పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడిన తరుణంలో రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థి, నిరుద్యోగులు అహర్నిశలు కష్టపడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతుంటే పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే స్పందించి టీఎస్పీఎస్సీ చైర్మెన్, సభ్యులను తొలగించాలని కోరారు.లేనిపక్షంలో తమసంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్

- నాడు అలా....! నేడు ఇలా......!
- పాత స్థితికి పౌర సేవాపత్రం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మంగళవారం 'నవతెలంగాణ'లో 'పడకేసిన పౌర సేవాపత్రం...!' పేరిట ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో పక్కకు పడేసిన పౌర సేవాపత్రాన్ని ప్రజలకు కనిపించే విధంగా బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తాను పీహెచ్‌సీలో విధులలో చేరక ముందు నుండి పౌర సేవాపత్రం పక్కకు పడేసి ఉందన్నారు.తాను గమనించలేదని, గమనించి ఉంటే ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేసే దానిని తెలిపారు.నవతెలంగాణ కథనంతో విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. సమాచారహక్కుచట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు మామిడి పరంధాములు మాట్లాడుతూ పౌర సేవాపత్రాన్ని ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేసినందుకు గాను నవతెలంగాణ పత్రికకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దేశంలో బీజేపీ పాలన ప్రమాదకరమని సీపీఐ(ఎం) మండల ప్రధాన కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసాపురం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ప్రజలను పన్నులు కట్టే యంత్రాలుగా చేస్తూ అనేక భారాలు మోపుతుందన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బడా పెట్టుబడిదారులకు,కార్పొరేటర్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని తెలిపారు.ఈ నెల 17హనుమకొండ నుండి జనచైతన్య యాత్ర కార్మిక, కర్షక కార్మిక, కర్షక రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.నెలలు గడుస్తున్నా మండలవ్యాప్తంగా ఆర్అండ్‌బీ రోడ్లపై కంకర పోసి ఇంత వరకు తారురోడ్డు వేయ్యకపోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు.ప్రజలు రోడ్డుపై వెళ్తూ అనేక మంది కింద పడతున్నారన్నారు.వెంటనే ఆర్అండ్‌బీ వారు బీఆఫీస్ ముందు మండల వ్యాప్తంగా ధర్నా చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలకమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ, శాఖ కార్యదర్శి మాదూరి నర్సింహాచారి, శాఖ సభ్యులు తంగెళ్ల గోపరాజు, కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాసరావు, గుంజే రామకృష్ణ, వెంగళ్‌రెడ్డి, సంజీవరెడ్డి, పోలేబోయిన శ్రీను, కుక్కడపు స్వామి పాల్గొన్నారు.



పంచాయతీ సిబ్బంది రివ్యూ సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఎన్.యాదయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయితీ సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శులు,టెక్నికల్ సిబ్బంది ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం పంచాయతీ సిబ్బంది డైరీని ఆవిష్కరించారు.ఇది పంచాయతీ సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి,ఎంపీఓ మౌలానా, జిల్లా పంచాయతీ కార్యదర్శులు, అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్,సాయిలక్ష్మీ, బానోతుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ అధికారంలోకొచ్చిన నాటి నుండి రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం మండలంలోని పాలెన్నారం గ్రామంలో రూ.30 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.గత పాలకుల కాలంలో ఏనాడూ జరగని అభివృద్ధి బీఆర్ఎస్ అధికారంలోకొచ్చాక జరిగిందన్నారు.సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరపు వెంకటనర్సిరెడ్డి, వార్డుసభ్యులు నాగలక్ష్మీ దేశబోయిన నాగయ్య ,సైదులు,జానకిరామయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరాజు, పర్వతం గురవయ్య,వెంకట్, కట్టబోయిన విజయలక్ష్మీ, పాలబోయిన వీరస్వామి,బజారువెంకన్న పాల్గొన్నారు.



పోటీకి రాకుండానే తోక ముడిచారు

- మత్స్యకార్మిక సంఘం ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఘనవిజయం

నవతెలంగాణ-మునగాల

ఈ నెల14న కలకోవ గ్రామంలో జరిగిన మత్స్య కార్మిక సంఘం ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన సొసైటీ సభ్యులు పోటీకి రాకుండానే తోకముడుచుకుపోయారు.దీంతో సీపీఐ(ఎం)కు చెందిన సొసైటీ సభ్యులు సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మొత్తం 40 మంది సభ్యులు గల సొసైటీలో ఇద్దరు మరణించారు.ఇతర కారణాలతో ఇద్దరు ఓటింగ్‌కు హాజరుకాలేదు.అధికారపార్టీకి చెందిన ఐదుగురు ఎన్నికకు గైర్హాజరయ్యారు.దీంతో సీపీఐ(ఎం)కు చెందిన 33 మంది మెజారిటీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని ఘన విజయం సాధించారు.దీర్ఘకాలికంగా తమ ఆధీనంలో ఉన్న సొసైటీని తిరిగి కైవసం చేసుకొని ప్రత్యర్థులకు చెంప చెళు మనిపించారు.మొదటి నుంచి ఈ ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.20 ఏండ్లుగా సీపీఐ(ఎం) ఆధీనంలో వున్న సొసైటీని ఎలాగైనా రాబ ట్టుకోవాలనే ఉద్దేశంతో అధికార పార్టీ అనేక అడ్డదారులు తొక్కింది.ఎడాదిన్నర కింద జరగాల్సిన ఎన్నికలను సొసైటీలో కనీస సంఖ్యా బలంలేని అధికార పార్టీ నాయకులు అనేక కుంటిసాకులు చూపుతూ తరచూ ఎన్నికలను వాయిదాలు వేయిస్తున్నారు.చట్టబద్ధంగా సంఘానికి ఎన్నికలు జరిపించాలని కోరుతూ సంఘం మాజీ చైర్మెన్ బుర్రి శ్రీరాములు హైకోర్టును ఆశ్రయించారు.కలకోవ మత్స్య పారిశ్రామిక సంఘానికి ఎన్నికను నిర్వహించాలని హైకోర్టు పలు మార్లు ఆదేశించింది.అధికారాన్ని అడ్డు పెట్టుకుని కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఎన్నికలను వాయిదా వేయించింది.ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో అధికార పార్టీ నాయకులు ఎన్నికను జరగకుండా అనేక బెదిరింపులకు పాల్పడ్డారు.అడ్డదారుల్లో సొసైటీని రాబట్టేందుకు చేసిన అన్ని రకాల ప్రయత్నాలు విఫలమయ్యాయి.ప్రత్యర్థుల ఎత్తులను ధీటుగా ఎదుర్కొనేందుకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చివరి దాకా శ్రమించారు.తమ ఆధీనంలో ఉన్న సొసైటీని తిరిగి కైవసం చేసుకునేంతవరకు న్యాయ పోరాటం చేసి ఫలితాలు సాధించారు.సొసైటీ సభ్యులు ఐక్యంగా వుండి ప్రత్యర్థులకు తగిన విధంగా గుణపాఠం చెప్పారు.



పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి జన్మదినవేడుకలను మండలపరిధిలోని కొమ్మాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామనాయకులు ఆధ్వర్యంలో కట్ చేశారు.పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదారి వెంకటమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ కుంట్ల రేణుక గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ కొమ్మాల గ్రామఅధ్యక్షులు కుక్కడపు సైదులు, మండల యూత్ అధ్యక్షులు కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు బచ్చుటి ప్రవీణ్,గంగదారి శ్రీనివాస్ దేవాలయ డైరెక్టర్లు రాచకొండ వీరభద్రం,మందడికృష్ణారెడ్డి, కుంటిగొర్ల ఉప్పలయ్య,రావుల సత్తయ్య,వీరారెడ్డి,విజ్జిరెడ్డి,సంగు సంజీవరెడ్డి, రాచకొండ యాదగిరి,అర్జున్, గడ్డం సైదులు, జక్కి మహేష్, పెరుమాళ్ళ రాకేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంతవర్మ

నవతెలంగాణ-నూతనకల్

విధుల పట్ల అలసత్వం వహిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ భుజంగరావుపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకులు శ్రీకాంత్‌వర్మ ఉన్నతాధికారులను కోరారు.బుధవారం హాస్టల్ విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని ధర్నా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ రాత్రి సమయాలలో విద్యార్థులకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే చూసుకునే నాథుడే లేడన్నారు.ఎప్పుడో ఒకసారి హాస్టల్‌కు వచ్చిన వార్డెన్ రిజిస్టర్‌లో సంతకాలు చేసుకొని వెళ్ళిపోతున్నారన్నారు.వాచ్‌మెన్ రాత్రి సమయాల్లో ఉండకపోవడం, వర్కర్లు సమయపాలన పాటించకపోవడం జరుగు తుందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకుఆహారం అందించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు.ఉదయం చేసిన వంటను సాయంత్రం పెట్టడంతో విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గైర్హాజరైన విద్యార్థులను కూడా హాజరైనట్లు చూయిస్తూ విద్యార్థుల మెస్‌చార్జీలను వార్డెన్ కాజేస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తగిన సాక్షాలతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివేదిక అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్,చింటూ,అజయ్, వేణు, సూర్య, రాము, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుతో పేద ప్రజలలో నూతన వెలుగులు

నవతెలంగాణ-నూతనకల్

కంటి వెలుగు కార్యక్రమంతో పేద ప్రజలలో నూతన వెలుగులు నిండుతాయని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుగంటి ఉషా రామ్ కిషన్‌రావు, ఎంపీటీసీ ఉన్న లక్ష్మీ,ఉపసర్పంచ్ మున్న లింగయ్య, మండలవైద్యాధికారి కీసర ఆశ్రితరెడ్డి, సిబ్బంది తారమ్మ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షాసామగ్రి పంపిణీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యా ర్థులకు పరీక్ష సామగ్రి, అండ్ భారత రాజ్యాంగం, భూమి హక్కుల రికార్డు పుస్తకాన్ని కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యఅనేది ఎవరి సొత్తు కాదని, ఎవరైతే నిరంతరం అధ్యయన ప్రక్రియ చేస్తారో వారు జ్ఞానులుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తబిత,ఉపాధ్యాయులు, యువజన నాయకుడు చెరుకు విజయకుమార్,గైగుల సతీష్, గైగుల్ల శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్‌లోని మూడో వార్డులో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి, తూర్పాటి రాములు కి 60 వేల రూపాయలు,కళ్లెం దివ్యకి రూ.18,500. రూపాయల చెక్కులను . స్థానిక కౌన్సిలర్ బేతి రాములు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, బెదరకోట దుర్గేష్, కొంతం శంకర్,బింగి రవి, దుర్గేష్, పాషికంటి శ్రీనివాస్, ముగ్గు నరసింహ పాల్గొన్నారు.

పందులు,కోతులు,దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలోపందులు, కోతులు, దోమల నివారణ కోసం ఉన్నతాధికారులు, మున్సిపల్‌చైర్మెన్ తక్షణ చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం నాలుగో వార్డ్ కౌన్సిలర్ సంగ్ భూపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. . ఇటీవల కాలంలో పట్టణంలో పారిశుధ్య సమస్య తలెత్తిందన్నారు. పారిశుధ్య సమస్య పందులు కోతులు దోమల నివారించాలని కోరుతూ పురపాలక రాష్ట్ర కమిషనర్ కి హైదరాబాదు కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



కేవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని 5వ వార్డుకు చెందిన పులకరం నరేశ్ నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. బుధవారం కేవీఎస్ ఫౌండేషన్ చైర్మెన్ కొండమడుగు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో గడాల జంగయ్య సహకారంతో ఏర్పాటుచేసిన బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను ఎస్ఐ సైదులు చేతులమీదుగా నరేశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా కృష్ణయాదవ్, కొయ్యడ లింగస్వామి, ఊదరి రాజు, జిట్టా వెంకటేశ్, చీకూరి ఉదయ్, అరవింద్, కేతరాజు హరీశ్, గణేశ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, కూలీ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- 17న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

కేంద్ర ప్రభుత్వం అవలంబించే రైతు, కార్మిక, కూలీ వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఉద్యమించి తిప్పి కొట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ సంఘాల మండల జనరల్ బాడీ సమావేశం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. రైతు చట్టాలతో వ్యవసాయాన్ని కార్పోరేట్లకు తాకట్టుపెట్టి నూతనంగా విద్యుత్ సంస్కరణ బిల్లును తీసుకువస్తూ రైతుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన లేబర్ చట్టాలతో హక్కుల కోసం కార్మికులు పోరాడకుండా చేసి శ్రమను దోచుకుంటుందన్నారు. ఉపాధిహామీ చట్టానికి నిధులు కేటాయించకుండా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. బీజేపీ అవలంబించే



ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ చేపట్టి లక్షలాదిమందితో మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బల్గూరి అంజయ్య కందుల హనుమంతు, దోమలపల్లి నర్సింహ్మ, కూనూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో వలిగొండ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన పైళ్ల గోపి రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బీఆర్ఎస్ సభ్యత్వం ఉన్నందున సభ్యత్వ ఇన్సూరెన్స్ కింద రూ.2 లక్షల చెక్కును, పొద్దుటూరు గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షపతికి సిఎంఆర్ఎఫ్ రూ. 2 లక్షల 60 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు కంచల రామకృష్ణారెడ్డి, ,మండల నాయకులు పాల్గొన్నారు.



గీత కార్మికునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన పల్సం శ్రీనివాస్ గౌడ్ ఇటీవల తాటిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. అతను తీవ్ర గాయాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు తక్షణ ఆర్థిక సాయం కింద కల్లు గీత కార్పొరేషన్ నుండి మంజూరైన రూ.15 వేల చెక్కును బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి పి.యాదయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు,జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దేల రాజయ్య, సంఘం మండల సహాయ కార్యదర్శి పల్సము స్వామి. స్థానిక సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు బొమ్మగాని రామచంద్రయ్య,పల్సము బిక్షపతి, నేలపట్ల యాదయ్య,ఆలేటి యాదయ్య, తూర్పునూరు శంకరయ్య, పల్సము పాండరి,పల్సం కృష్ణ, పల్సం నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామ శివారులో గల వెన్నెల కళాశాలలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం నియమించబడిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. వచ్చే ఏప్రిల్ 3 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పరస్పర సమన్వయంతో, పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 267 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9059 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. ముందుగానే పరీక్షా కేంద్రాలను సందర్శించి పారిశుద్యం, టాయిలెట్స్ సరిగా వుండేలా చర్యలు తీసుకోవాలని, మంచినీటి సదుపాయం, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, మందులు, వైద్య సిబ్బంది, అవసరమైన వసతుల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో సమయపాలన కచ్చితంగా పాటించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదులలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు ఉండాలని, పరీక్ష ముందు రోజు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కృష్టారెడ్డి, పాండు మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాలోబీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ,వివిధ మండల , పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు ,పట్టణాల్లో పార్టీని మరింత పటిష్టపరిచి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలందరికీ వివరించి మరింత చేరువ కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు ,ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మెన్లు, పీఏసీఎస్ చైర్మెన్లు ,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

- తీవ్రంగా నష్టపోతున్న పత్తి రైతులు

నవతెలంగాణ-గుండాల

క్వింటాల్ పత్తికి పదివేల రూపాయల మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధర ప్రకటించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ నవంబర్ మాసంలో ప్రారంభించాల్సి ఉండగా నేటికీ అవి ప్రారంభం కాకపోవడంతో రైతుల ఇళ్లల్లో పత్తి నిల్వలు పేరుకుపోయాయన్నారు. మధ్య దళారులు రైతుల



అమాయకత్వాన్ని నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ తూకంలో మోసాలకు పాల్పడుతూ రైతులను నష్టాల పాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,మహమ్మద్ ఖలీల్,బత్తిని భిక్షం,కొలిచెలిమ అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ ,స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-అడ్డగుడూర్

పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు పెద్ద కుమారుడు పొన్నాల భగత్ చిన్న కుమార్తె పొన్నాల చంద్ర శ్రీభీమ్ పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీదేవికాల్వ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ పరీక్షా ప్యాడ్లను బుధవారం అందజేశారు. ఆనంతరం అంగన్వాడీకేంద్రంలో చిన్న పిల్లలకి ఆట వస్తువులతో పాటు మిఠాయిలు పంపిణి చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడి టీచర్ పొన్నాల మమత, పొన్నాల చంద్రకళ లక్ష్మీదేవికాల్వ మాజీ సర్పంచ్, బొమ్మగాని నాగయ్య, చెరుకు మధు, తదితరులు పాల్గొన్నారు.



కాన్షీరాం జయంతి

నవతెలంగాణ - భువనగిరి

బీఎస్పీ వ్యవస్థాపకులు మన్యవార్ కాన్షిరామ్ 89వ జయంతి ఉత్సవాలను బుధశారం జిల్లా కేంద్రంలో ఆపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, జిల్లా ఇన్‌చార్జి బండారు రవివర్ధన్, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, వడ్డిపల్లి దాసు,జిల్లా మహిళా



కన్వీనర్ పసునాది సంతోష, జిల్లా నాయకులు బోల్లేపల్లి అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి మొరిగాడి శ్రీశైలం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్సీరాం జయంతి వేడుకలను బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో కాన్సీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ ,సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య గౌడ్, నకిరేకల్ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకరికంటి నరసింహ, ఎర్ర నరేష్, ఎర్ర శివకుమార్, లల్లితేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న పనులు ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.బుధవారం కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మన ఉరు -మన బడి పనుల సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .

మండలంలోని మందనపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం జడ్పీటీసీ కుడుదుల నగేష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 111 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ సుప్రియ, సర్పంచ్ పండరి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఏఎన్ఎం జయమ్మ ,ఆశావర్కర్లు లక్ష్మి ,కమల, విజయ ,సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





లావణ్యకు అవార్డు

నవతెలంగాణ -భువనగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ సరస్వత పరిషత్ లో ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమోటిక్ రిలేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ సందర్భంగా పట్టణానికి చెందిన ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు ఇటికాల లావణ్యకు యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అవార్డ్ ఇన్ జెండర్ ఈక్విటీ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉమెన్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ఆకుల లలిత గున్న రాజేందర్ రెడ్డి, డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆమెను కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేందర చారి, ఇటికాల నాగమణి, ఇన్నర్ విల్ క్లబ్ డాక్టర్ జయశ్రీ బండారు జయశ్రీ, గడ్డం జ్యోతి, డాక్టర్ ఆశ్లేష, కాచ రాజు జయ ప్రకాష్ పలువురు ఇన్నర్ విల్ పాల్గొన్నారు.

కంటి వెలుగు తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో రహదారి బంగ్లా వద్ద ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.ప్రజలకు మెరుగైన కంటి వైద్య సదుపాయాలు అందజేయాలని కోరారు. మొత్తం 106 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ నరేష్, కంటి వైద్యులు ఝాన్సీ, మానస , వర్షిని, సూపర్వైజర్ యాకయ్య, మున్సిపల్ సిబ్బంది ఆలేటిలింగం, పాములపర్తి రామచంద్రారెడ్డి, ఆడెపు బాలస్వామి, వడ్ల శోభన్ బాబు, కోటగిరి పాండారి , తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చెరుకు యాదయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. అతని వైద్య ఖర్చుల కోసం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రూ.25వేల ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యూమ్ యాదయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఖయ్యూమ్ మాట్లాడుతూ రాజీవ్ ట్రస్టు కాంగ్రెస్‌పార్టీకి చెందిన నిరుపేద కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల నర్సింహా, సుర్వి నర్సింహాగౌడ్, చామకూర రాజయ్య పాల్గొన్నారు.



బీర్ల ఫౌండేషన్ వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వాసాలమర్రి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.సీఎం కేసీఆర్ దత్తత తీసుకోవడం వల్ల ఈ గ్రామానికి బీర్ల ఫౌండేషన్ నుండి సేవలు అందించలేకపోయామని.ఇక కేసీఆర్ పని అయిపోయిందన్నారు. కొనపూర్,ఇబ్రహీపూర్ గ్రామాల్లో వాటర్ క్యాన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసాల గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ గ్రామంలో ఎవరికైనా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించారా అని ప్రశ్నించారు.ఎవరికైనా రుణమాఫీ చేశారా అని అడిగారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,మండల పార్టీ శంకర్ నాయక్,ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీ మోహన్ బాబు,సర్పంచ్ బిచ్చు నాయక్,బిసి సెల్ రామగోని వెంకటేష్,ఎస్సి రఘు,ఎస్టీ సెల్ పట్టు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు,సోమల్ల వెంకటేష్,బాబు,నర్సింహులు,శివారములు,వల్లపు రమేష్,పొగుల నర్సింహులు, మెరుగు సత్యం,సతీష్,యాదగిరి, రామ్మోహన్ రెడ్డి,బాలకృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణానికి సహకరించాలి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించడానికి సహకరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనరసు ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని హెచ్పీసీఎల్ ఇన్‌చార్జి అధికారికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జెడ్పీటీసీ పున్న లక్ష్మిజగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ ఎంపీటీసీ రాపోలు నరసింహ, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం, ఉప సర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దిశ పేపర్ పై చర్యలు తీసుకోవాలని ఏసీపీకి ఫిర్యాదు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారు అనిల్ కుమార్ రెడ్డి పై అసత్య వార్తలు ప్రచురించిన దిశ దినపత్రిక పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏసీపీ వెంకట్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజ నిజాలు తెలుసుకుని వార్తలు ప్రచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసుకుంట్ల సత్యనారాయణ, పొత్నాక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, ఎండి.మజార్, అంగడి నాగరాజ్, సయ్యద రషీద్, హుస్సేన్, ఎండి ఆబిద్ అలీ, పిట్టల బాలరాజ్, కూర వెంకటేష్, జిట్ట మల్లారెడ్డి, పోకల యాదగిరి, ఎడమ ప్రవీణ్, ఎండి ఎజాజ్, ఉపేందర్ పాల్గొన్నారు.

దిశ దిన పత్రిక పై చర్యలు తీస్కువాలని నిజ నిజాలు తెలుసుకుని వార్త లో ప్రచారించాలని మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఎదురుకులేక ఇలాంటి పనులు చేస్తున్నారని తెలిపారు. దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిక్కుల వెంకటేష్, వల్లందాస్ ఆదినారాయణ, నానం కృష్ణ గౌడ్ ,నుచ్చు నాగయ్య యాదవ్, ఎడ్ల శీను, సిరికొండ శివకుమార్, చుక్క స్వామి, గుమ్మడల్లి రమేష్, ఐలయ్య, బింగి బిక్షపతి, రాజు, జిన్నా మల్లేష్, చిన్నం శ్రీను, మహేష్ యాదవ్, పాల్గొన్నారు.



గ్రంథాలయానికి పెండ్లి కానుకగా పుస్తకాలు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రానికి చెందిన సూరేపల్లి మాధూర్ కీర్తనల పెళ్లి సందర్భంగా రూ.8 వేల విలువైన పుస్తకాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి బుధవారం బహూకరించారు. ఈ పుస్తకాలను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆ పాఠశాల ఉపాధ్యాయులకు కళ్యాణ వేదికపై అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

కిట్స్ విద్యార్థినులు ప్రాంగణ నియామాలకు ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ బీటెక్ నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ సంస్థ అయిన ఇంటెల్లి పాట్ 16 మంది నియామకమయ్యారని ఆ కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.16 మంది విద్యార్థులకు నియామకపత్రాలు అందించారు. ఒక్కొక్కరికి వార్షిక వేతనం రూ.7.25 లక్షల వేతనం అందుకోనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అకాడమిక్ అడ్వయిజర్ నాగార్జునరావు, కృష్ణారావు పాల్గొన్నారు.



కార్మికుల ఆస్తుల జోలికొస్తే ఊరుకోం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని లింగగిరి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధ గ్రామకమిటీ సమావేశం గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా అధ్యక్షతనలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను విచ్చేసి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్‌కోడ్‌ల పేరుతో అసంఘటిత కార్మికుల శ్రమను కార్పొరేట్ పెత్తందారులకు కేంద్రం ప్రభుత్వం దారాదత్తం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను సక్రమంగా కార్మికులకు ఖర్చు చేయకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు.పెండింగ్ క్లెయిమ్‌లను, నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ సాక్షిగా ఇస్తామన్న మోటార్ సైకిల్‌ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎలక సోమ య్యాగౌడ్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, మండల ప్రధానకార్యదర్శి షేక్‌ముస్తాఫా, నాగుల్‌మీరా, నయీం, బండిగోపి, కవిత, నాగరాజు, వెంకటరమణ, దాడి వెంకటరెడ్డి, జానిమియా, నబి, నగేష్, కన్నయ్య, అచ్చయ్య, శాంతయ్య పాల్గొన్నారు.



ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.బుధవారం స్థానిక విద్యానగర్‌లోని 45వ వార్డులో గండూరి రామస్వామి జానకమ్మ ఉచిత వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళల సంక్షేమం కోసం, మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమ్మాయిల పెళ్లి కోసం కళ్యాణలక్ష్మి పథకం, ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పు కోసం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా కేసీఆర్ కిట్ అందజేస్తున్నారని తెలిపారు.పేద ప్రజల పిల్లలు చదువు కోవడానికి వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు గండూరికృపాకర్, నూకల వెంకటరెడ్డి, బండారు రాజా, గోపగాని గిరి, మిట్టపల్లి రమేష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తెరటపల్లి సతీష్, బెజగం ఫణి, పిశిక సువర్ణ, మురారిశెట్టి జోగయ్య, మేడిగ రమేష్, ఎస్ఐ జనార్దన్‌రెడ్డి, మెప్మా పీడీ రమేష్‌నాయక్, వార్డు ఆఫీసర్ ఉపేంద్రాచారి, జవాను కొండేటి వెంకన్న, వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అఫ్రిన్, రోజారాణి ఆప్టొమిస్ట్ సూపర్‌వైజరు ఉపేంద్ర,మనోహర్, డీఓ రమ్య, ఏఎన్ఎంలు విజయ,మాధవి, ఆర్‌పీ విజయ, కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్, ఇస్మాయిల్, కస్తూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియట్ కళాశాల, గురుకుల కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 262 మంది విద్యార్థులకు గాను 246 మంది విద్యార్థులు పరీక్షల హాజరయ్యారు. 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ చల్ల ప్రభాకర్ రెడ్డి విలేకరులకు తెలిపారు . పరీక్షల తనిఖీ అధికారిగా కే శ్రీనివాసరావు హాజరై పరీక్షల నిర్వహణ పరిశీలించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ముందుగానే పరీక్షలకు అర్ధగంట ముందు పరీక్ష ఆలు వద్దకి చేరుకున్నారు. పరీక్షల నిర్వహణలో ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఒకలా, ప్రభుత్వ కళాశాల విద్యార్థులను మరోలా చూస్తున్నట్లు ఆరోపణలు వినిపించాయి.

ఇంటర్ ఫస్టియర్ ప్రశాంతం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో మంగళవారం ఇంటర్‌ఫస్టియర్ పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది.మండలంలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశారు.అనంతారం మోడల్ కళాశాల, తిరుమల సహకార జూనియర్ కళాశాల ఈ మేరకు మోడల్ కళాశాలలో జనరల్ విభాగంలో 127 మంది విద్యార్థులకు గాను 82 మంది విద్యార్థులు హాజరు కాగా 45 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా వొకేషనల్ విభాగంలో 198 మంది విద్యార్థులకు గాను 127 మంది విద్యార్థులు హాజరుకాగా 71 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆకళాశాల ప్రిన్సిపాల్ చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. అదేవిధంగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో 139 మంది విద్యార్థులకు గాను 135 మంది విద్యార్థులు హాజరుకాగా 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ సూపరిండెంట్ హయగ్రీవమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు డి.నవీన్, నయీమ్,సీహెచ్.లింగం, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

తుంగతుర్తి : మండలకేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరు కున్నారు.పరీక్షాకేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 186 మంది గాను 172 మంది హాజరైనట్లు, గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 144 మందికి గాను 135 మంది హాజరైనట్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 166 మందికి గాను 158 మంది హాజరైనట్లు, ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు శ్యామలత, దుర్గభవాని, ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

కోదాడరూరల్ : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.విద్యార్థులు ముందుగానే పరీక్షాకేంద్రాలకు చేరుకోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలగలేదు.పట్టణంలోని ఏడు పరీక్షా సెంటర్లలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో 2164 విద్యార్థులకు 2028 మంది విద్యార్థులు హాజరు కాగా 136 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.విద్యార్థులకు వేసవికాలం కావడంతో మంచినీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.



అక్రమవెంచర్లతో పెరుగుతున్న ఘర్షణలు

నవతెలంగాణ-చిలుకూరు

పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అక్రమ వెంచర్లతో వెంచర్ల మధ్య గొడవలు తారస్థాయికి చేరిన సంఘటన మండలంలోని జానకినగర్‌తండా పరిధిలో ఆంజనేయ టౌన్‌షిప్ వద్ద బుధవారం చోటు చేసుకున్నది.ఆంజనేయ టౌన్‌షిప్ కాలనీ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. 2014లో కొండ రాంబాబు ఆంజనేయ టౌన్ షిప్ అనే వెంచర్ నిర్మాణం చేసి వెంచర్లలో 26 ఇండ్లను నిర్మాణం చేసి 2019వ సంవత్సరంలో వెంచర్ కి చుట్టూ ప్రహరీ నిర్మించి ఇండ్లను విక్రయించాడన్నారు.వివిధ రకాల జాబులు చేసే ఉద్యోగస్తులు కోదాడకు దగ్గరగా ఉండటంతో ఇండ్లను కొనుగోలు చేశారన్నారు. ప్రస్తుతం అదే వెంచర్ పక్కన ఇంకొక వెంచర్ నిర్మాణం చేసిన వ్యక్తి తన వెంచర్ నుండి ఆంజనేయ టౌన్‌షిప్ వెంచర్ ద్వారా మెయిన్ రోడ్ ఎక్కి వెళ్లాలని, ఆ వెంచర్‌కు ఈ వెంచర్‌కు మధ్య ఉన్న గోడను తీసేయాలని ఒండు మూడు నెలల నుండి ఆంజనేయ టౌన్‌షిప్‌లో ఉన్న ప్రజలను సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. దీంతో ప్రజలు ఒప్పుకోకపోవడంతో మండల స్థాయి అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకురావడంతో ఆంజనేయ టౌన్షిప్ ప్రజలు చిలుకూరు మండలకేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అయినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో సదర్ వెంచర్‌కు సంబంధించిన వ్యక్తి బుధవారం గోడను తొలగించి బజారును తన వెంచర్‌లోకి కలుపుకోవడానికి ప్రయత్నించగా ఆంజనేయ టౌన్‌షిప్ ప్రజలు అడ్డుకోగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సామరస్యంగా మాట్లాడుకోవాల్సిందిగా ఆదేశించారు. కాగా ఆంజనేయ టౌన్‌షిప్ వాసులు మాత్రం సదర్ వెంచర్ వ్యక్తి జిల్లా స్థాయి నుండి అధికారులను ముడుపుల అప్పజెప్పి వెంచర్ వద్దకు తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



ఘనంగా పెద్దమ్మతల్లి జాతర

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని బీక్యాతండాలో మంగళవారం ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.సర్పంచ్ బానోతు అంబేద్కర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. నృత్యాలను ఆయా పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆయా పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకాలయాపన చేయకుండా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ వెంటనే చేసి మాట నిలబెట్టుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు.మతతత్వ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు,దేశ సంపదను కొంత మంది కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర నిర్వహించారు..రాహుల్ గాంధీ పాదయాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ సూర్యాపేట నియోజకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మహా పాదయాత్ర చేపట్టారు.పాదయాత్ర విశేష ప్రజా స్పందనతో దిగ్విజయంగా కొనసాగుతున్నది.బుధవారం 27వ రోజు 335 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.మండలంలోని వల్లభాపురం నుండి ప్రారంభించిన పాదయాత్ర తుల్జారావుపేటకు చేరుకుంది. అనంతరం ప్రజలను ఉద్దేశించి పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడారు.తెలంగాణ సాధిస్తే మన బతుకులు బాగుపడతాయని అనుకున్నాంకానీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం, సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబం మాత్రమే బాగుపడ్డాయని తెలిపారు.తెలంగాణ సెంటిమెంట్‌తో మన ప్రాంతం వాడు కాకపోయినా తుంగతుర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తి అయినప్పటికి గెలిపించామన్నారు.మన దయతో మంత్రిగా ఎదిగిన జగదీశ్‌రెడ్డి తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు.రానున్న రోజులలో సూర్యాపేటలో బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేసి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, నామా ప్రవీణ్, ఫరూక్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీతో విద్యార్థులకు భవిష్యత్ బంగారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్సీసీలో చేరడంతో విద్యార్థులకు భవిష్యత్ బంగారంగా మారుతుందని,విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి షబ్బీర్, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2023–24 సంవత్సరానికి గాను , పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేసేందుకు ఎన్‌సీసీ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 70 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 19 మంది బాలికలు, 21 మంది బాలురు మొత్తం 40 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ వరంగల్ అధికారులు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, ఖాజా అలీ, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, హరనాథ్ రెడ్డి, సాంబశివ, నవీన్, మురళి, రవి, వేణు, మేరీ స్వరూపరాణి, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, కవిత, దుర్గమ్మ, కాడెట్లు, అర్చన, భాను, శ్రీజశ్విని, హేమంత్, అక్షర్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చిరుమర్తి లింగయ్యపై చర్యలు కోరుతూ ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలుచేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, పట్టణ అధ్యక్షురాలు చింతకింది కీర్తి అధ్వర్యంలో ఎఎస్ఐ మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల కల్పన , చింతకింది కీర్తి ,చిరిగె శ్రీనివాస్, బడుగు జహంగీర్, తునికి దశరథ, కటకం రాజు, జెట్ట సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని తాటికోల్ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి, కొండ భీమనపల్లి సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి, మాట్లాడుతూ మహిళలు రాజకీయాలలో, ప్రభుత్వం ఉద్యోగంలో, వ్యాపారాల్లో, ఏ విధంగా తీసుకున్న పోటీపడుతుండడం గర్వకారణమన్నారు. సమాజంలో మహిళలను గౌరవించాలని తెలియజేస్తూ, మహిళలను గుర్తించి సన్మానం చేసిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

నవతెలంగాణ-మునుగోడు

బడుగు బలహీన వర్గాలకు మేలుకొలుపు కాన్సిరాం చేసిన కృషిని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొట్ట శివ పిలుపునిచ్చారు. బుధవారం కాన్సిరాం 89వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ప్రజలకు, చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల నాగయ్య, మునుగోడు నియోజకవర్గ ట్రెజరరీ కత్తుల పరమేష్, మునుగోడు మండల ఉపాధ్యక్షులు గోలి ప్రవీణ్, నియోజకవర్గ నాయకులు హరీష్, పందుల సురేష్, ఈరపురి జనార్ధన్, తీగల రమేష్, వెంకట్, వేణు, కట్టెల నరేష్, కత్తుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ మీడియట్ పరీక్షలు మొదటి సంవత్సరం తెలుగు పరీక్షతో ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షకు సెట్ "సి" ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు. నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాంపల్లి(పెద్దాపురం), గుర్రంపోడు మండలం ఆదర్శ జూనియర్ కళాశాలల విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలకు 373 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 9మంది గైర్హాజరయ్యారు. 364 మంది పరీక్షలు రాశారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ముందుగానే పరీక్ష హాలుకు చేరుకున్నారు. మొదటిరోజు పరీక్షలను స్థానిక తహసీల్దార్ సి లాల్ బహదూర్, ఎస్సై రావుల నాగరాజు, సిట్టింగ్ స్క్వాడ్, డి.దయాకర్‌రెడ్డి పరిశీలించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరింటెంట్ గంధం మోహన్‌రావు, డిపార్ట్మెంటల్ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొలకపట్టణం గ్రామం నుండి ప్రారంభమైన కల్లుగీత కార్మిక సంఘం పాదయాత్రకు మద్దతు పలికారు. కల్లు గీతా కార్మికులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి, బొంగర్ల వినోద్ ,కల్లు గీతా కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, కార్మిక సంఘ నాయకులు కొండ వెంకన్న, లింగస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మల్లేష్, శంకరయ్య

నల్లగొండ:తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నల్లగొండ జిల్లా సదస్సు బుధవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం నూతన జిల్లా కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కుంటి గొర్ల నాగరాజు, అధ్యక్షులుగా సాగర్ల మల్లేష్, ఉపాధ్యక్షులు కంపెనరేష్, మర్రి రామలింగం నల్లవెల్లి స్వామి, గంట వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య, సహాయ కార్యదర్శులు రెముడాల ఆనంద్, నల్లబోతు సోమయ్య, జాల ఆంజనేయులు ,పాక మల్లయ్య, కోశాధికారిగా మెట్టు నరసింహలతోపాటు 15 మందితో జిల్లా కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న లబ్ధిదారులందరికీ వెంటనే గొర్రెల పంపిణీ చేయాలన్నారు. ఈ సదస్సులో అనేక తీర్మానాలను ప్రవేశపెట్టారు. వాటి అమలు కోసం జీఎంపీఎన్ ఆధ్వర్యంలో జరిగే పోరాట కార్యక్రమాల్లో రాజకీయాల కతీతంగా గొర్రెలు, మేకల పెంపకం దారులు, వృత్తి శ్రేయోభిలాషులు గొల్ల కురుమ పెద్దలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ ప్రథమ పరీక్షలకు 21 మంది గైర్హాజరు

నార్కట్‌పల్లి:మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామ శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో బుధవారం ప్రారంభం అయిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో మొదటి రోజు తెలుగు పరీక్ష కు 21 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రమ పేర్కొన్నారు. మొత్తం 300 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 279 మంది విద్యార్థులు హాజరు అయినట్లు ఆమె తెలిపారు.

నిరుద్యోగులకు అండ... ఏకే ఫౌండేషన్

- రాజకీయం ఒకవైపు... ప్రజాసేవ ఇంకోవైపు
- పల్లెపల్లెకూ ఏకే ఫౌండేషన్ సేవలు...సమస్యలుంటే చేయూత
- పండగ పబ్బాలు, కష్ట సుఖాల్లో ప్రజలతో మేమేకం
- యువత వెన్నెంటే ఉంటున్న అనిల్‌కుమార్



నవతెలంగాణ-నిడమనూరు

అయన జీవితంలో షార్ట్ కట్స్ లేవు. షార్ట్ కట్‌లోనే ఎదగాలనే ఆలోచనలు అంతకంటే లేదు. ఉన్నదల్లా నలుగురికి తోడ్పడాలి. చివరి



శ్వాస వరకు ఎదుటివారికి చేయూతను అందించాలనే తపనే నిత్యం అయాన మస్తిష్కాన్ని తోలుస్తుంది. ఉన్నత చదువులు చదివి ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నత ఉద్యోగం సాదించినా అంతటితోనే తృప్తి పడకుండా ప్రజా సేవకు పరితపించాడు. మొక్కవోని దీక్షతో తన సంకల్పాన్ని నెరవేర్చుకుంటున్నారు కట్టెబోయిన అనిల్ కుమార్.

ఎన్నో ఆటుపోట్లను అధిగమించి అంచలేంచెలుగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించాలనే ఆశయం వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఏకే ఫౌండేషన్ సేవలతో ప్రశంసలు అందుకుంటున్న కట్టెబోయిన అనిల్ కుమార్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమాలతో నియోజక వర్గంలో యువతలో నూతన ఆలోచనలకు కరణం అవుతుండడం విశేషం.



నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం చిలకాపురం గ్రామంలో సామాన్య రైతూ కుటుంబంలో పుట్టి పెరిగిన కట్టెబోయిన అనిల్‌కుమార్ ఎంబీఏ ఐసీడబ్ల్యు ఎల్ఎల్బీ చదివి నార్త్ అమెరికాలో ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నెలకి 3.5 లక్షల ప్యాకేజీలో ఉద్యోగం చేశాడు. కానీ తను మాత్రం అక్కడితో ఆగిపోకుండా తన అలోచనలు ఆవిష్కరణలు మరింత విస్తృతం చేయాలనుకున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగానికి రాజీనామా చేసి సొంత ప్రాంతానికి చేరుకున్నారు. తాను బావించినట్టుగానే వందలాది మంది నిరుద్యోగులకు నిరుపేదలకు ఉపాయోగ పడేలా ఏకే ఫౌండేషన్ పేరుతో సేవలను కొనసాగిస్తున్నారు. ఈ కృషీ ఫలితమే ఊరూరా అయన పేరు అందరి నోట వినిపించేలా చేసింది. పుట్టిన గడ్డను ప్రజలను మరింత దగ్గర చేసింది.

చైతన్యం తెచ్చే చర్యలు...

చదువుకున్న వాడికే చదువు విలువ తెలుస్తుందని పెద్దలు అన్నట్లుగానే ఉన్నత విద్యను అభ్యసించిన అనిల్ కుమార్ యువతకు ఆదర్శంగా మారారు. అందరూ చదువుకునేలా ఊరూరా ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామాల్లో గ్రంధాలయాలు,కంప్యూటర్‌లు ఏర్పాటు చేసి చైతన్యం తెచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. పోలీస్ ఇతర పోస్టుల భర్తీకి గతేడాది నోటిఫికేషన్ వెలువడగానే వందలా మంది మందికి ఉచితంగా పంపిణీ చేశారు. జాబ్ మేళాలు ఏర్పాటు చేసి వందలాది మంది గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్స్, ఉచిత సాఫ్ట్వేర్ కోర్సులు, విద్యార్థులకు, యువతకి కెరియర్ గైడెన్స్ పోగ్రామ్స్, విద్యార్థులకి యువతకి కౌన్సిలింగ్ అవగాహన శిబిరాలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో మరమత్తు పనులు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేశారు. క్రీడలు క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి దాతృత్వం చాటుకున్నారు. పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించి దాతృత్వం చాటుతున్నారు.

రాజకీయంపై ఆసక్తి..అంతే ఆదరణ

వారసత్వ రాజకీయాలు పరిపాటి రోజుల్లో గాడ్ఫాదర్ లేకపోయినా ప్రజలకు ప్రత్యక్ష సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని అనిల్‌కుమార్ చెప్పడం అయన డైనమిజన్ని తెలియజేస్తోంది. ఏకలవ్యుడిలా స్వద్యయనం ప్రారంభించి అనతి కాలంలోనే అన్ని వర్గాల ఆదరణ చురగొంటున్న అనిల్‌కుమార్ పట్ల యువత కూడా ఆకర్షితులు అవుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీ సామాజిక వర్గం నుంచి ముందుకు వస్తున్న ఆయనకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుండడం చూసి పలు పార్టీల నేతల గుండెలోనూ రైళ్లు పరిగెడుతున్నాయి.

పలు పార్టీలు ఆయనను ఆహ్వానించినా ఎలాంటి ఆతృత లేకుండా ప్రజలతో కలిసి తనపని తాను చేసుకుంటూ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో రాబోయే రోజుల్లో నాగర్జున సాగర్‌లో అనిల్‌కుమార్‌కు మంచి అవకాశం వుంటుందని రాజకీయ విశ్లేషకులు సైతం బావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కట్టెబోయిన అనిల్‌కుమార్ పట్ల ప్రజలు కుడా ఆసక్తిగా ఉన్నట్లు చర్చలు మొదలు కావడం గమనర్హం.



కలిసొచ్చే అంశాలు

ఉన్నత విద్యావంతుడు, స్థానికుడు, నియెజకవర్గా వ్యాప్తంగా బంధువర్గం, పుష్కరకాలంగా నియెజకవర్గా వ్యాప్తంగా విస్తృతం గా కార్యక్రమలు నిర్వహించడం ద్వారా ప్రతి గ్రామంతో అన్ని వర్గాల ప్రజలతో అనుబంధం కల్గి ఉండడం, విషయ పరిజ్ఞానంలో మేటి,మంచి వాక్కుచాతుర్యం కల్గి అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే ప్రసంగ ప్రావీణ్యం,యువత, విద్యావంతులు, మేధావులలో మంచి పేరు,పి.జీ చదువుకొనే రోజుల్లో విద్యార్ధి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం, 2014 నుండి ప్రత్యక్ష రాజకీయాలలో గ్రామ స్థాయి నుండి నియెజకవర్గా స్థాయి ఎన్నికల్లో ప్రముఖ పాత్ర పోషించడం.



సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మాలిగ మహేష్ అనారోగ్యంతో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని అండగా ఉండేందుకు మునుగోడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల చెక్కును మంజూరు కావడంతో బుధవారం ఆ గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకులు మందుల బీరప్ప లబ్ధిదారుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మందుల నరసింహ, మురారి శెట్టి యాదయ్య, మందుల స్వామి, చిలకరాదు నరసింహ, మాలిగ పండు, మాలిగ రమేష్ తదితరులున్నారు.

అయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులకు ఈకేవైసీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల జారీ కోసం మండల పరిధిలోని మాంద్ర బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని 200 మంది కి అయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ఈ కేవైసీ ని ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్ , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేష్, పాలడుగు నగేష్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మెడి గణేష్, బీజేపీ సీనియర్ నాయకుడు పున్నా శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు జెరిపోతుల లింగస్వామీ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని నీమానాయక్ తండాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బాణావత్ మోతి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిర్లా, సూపర్ వైజర్ స్లీవమ్మ, సర్పంచ్ సలహాదారులు బాణావత్ శంకర్, సురేష్ ఏఎన్ఎంలు రేణుక, చంద్రకళ, డీఓ కొండల్, ప్రవళిక, ఆశా వర్కర్లు మంగమ్మ కలమ్మ కల్పన ప్రమీల, అరుణ, ఉమ పాల్గొన్నారు.

మండల వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-నిడమనూరు



మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన కేశబోయిన వినయ్‌కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించింది. షాద్ నగర్‌లోని ఫరూక్ నగర్ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న వినయ్ కుమార్ పీహెచ్ డీలోనీ చరిత్ర విభాగంలో నిజాం రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి అనే అంశం పై ప్రొఫెసర్ భానుమతి రంగారావు పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించింది. తమ గ్రామ వాసికీ డాక్టరేట్ లభించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ పరీక్షాకేంద్రం తనిఖీ

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు బుధవారం తనిఖీ చేశారు. పరిక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంట ఇబ్బందులు పడకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, తహసీల్దార్ గణేష్, ఆర్ఐ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పాల్తీ తండాకు చెందిన పాల్తీ దస్రు నాయక్ కూతురు లక్ష్మీ వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కంకణాల నివేదితరెడ్డి తెలుసుకుని తన వంతుగా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం నియోజకవర్గ గిరిజన మోర్చా కన్వీనర్ పాల్తీ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నులక వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు సల్వాది గోవిందు, బీజేఎం, మండల యూత్ ప్రెసిడెంట్ ఖమ్మంపాటి రవి, దేగవత్ జగన్, ఆర్ ఎం పి డాక్టర్ అంగోత్ సేవ, వార్డ్ మెంబర్ పాల్తీ రాందాస్,పాల్తీ రంలాల్ పాల్తీ మోతిలాల్, పాల్తీ రవీందర్, పాల్తీ బాలు, పాల్తీ కృష్ణ ,పాల్తీ మొయిలాల్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ సెక్రెటరీగా సత్యనారాయణరాజ్

పెద్దవూర :కాన్షిరాం జయంతి రోజున బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో తంగేళ్ల సత్యనారాయణరాజ్‌ను నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు పార్టీ కండువ కప్పి బుధవారం పెద్దవూర మండల కేంద్రంలో నియమాక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైదులు మాట్లా డుతూ బీసీ ప్రజలు హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ట్రెజరరీ నేర్సింహ, మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు, గుర్రంపోడ్ మండల అధ్యక్షులు కొమ్ము రమేశ్,ఏర్పులనాగరాజు, అంజి,ఆంజనేయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ :కంటి వెలుగు వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని 35 వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాంధీ నగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సి వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్ శిరీష, పీఎంఓ శ్రీధర్, సూపర్వైజర్ రాంబాబు, ఏఎన్ఎంలు మాధవి, విజయలక్ష్మి, రోజా, గీతాలక్ష్మి, నిర్మల, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నిందితుని రిమాండ్

మిర్యాలగూడ :మహిళను ప్రేమ పేరుతో మోసగించి పెండ్లికి నిరాకరించిన నిందితున్ని బుధవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన బైక్ మెకానిక్ సంకబుడ్డి రాజు అలియాస్ రవి కుమార్ పెండ్లి అయిన ఒక యువతిని నిన్ను నేను ప్రేమిస్తున్నానని పెండ్లి చేసుకుంటానని నమ్మబలికి స్నేహం పెంచు కున్నాడు. పెండ్లి అయిన ఆరు నెలలకె ఆమె తన భర్త నుండి విడాకులు తీసుకునేటట్లు చేసి, ఆ తర్వాత మొఖం చాటేశాడు. పెండ్లి కి నిరాకరించడంతో పాటు నిద్రమాతలు మింగి ఆత్మహత్య చేసుకునేలా పురిగొల్పాడన్న యువతి ఫిర్యాదు మేరకు ఈ నెల 12న రెండో పట్టణ ఎస్సై డేగల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ కి తరలించినట్లు బుధవారం పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం రాయినిగూడెం, కిష్టారాయినిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల కళమ్మ విజయ్, ఉపసర్పంచ్ గోపర్ల భారతమ్మ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

"కంటి వెలుగు" దేశానికి వెలుగు

తెలంగాణ "కంటి వెలుగు" దేశానికి వెలుగని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం గొల్లపల్లి, గడియగౌరారం గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ



డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు ఉజ్జిని లక్ష్మి విద్య సాగర్‌రావు, దార్ల విశ్వనాథం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జిని నర్సింహరావు, ఉప సర్పంచులు నక్కనమోని ప్రేమలత పరమేష, ఎదుళ్ల ప్రియాంక గిరిబాబు, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, మైనారిటీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

మర్రిగూడ :పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. పీఆర్ఆర్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పీఆర్ఆర్ ఫౌండర్ పాండురంగారావు విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్, పీఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చేల్లం పాండురంగారావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల రఘుమయ్య, పాఠశాల చైర్మెన్ పందుల కృష్ణ, ప్రిన్సిపాల్ శివ స్వరూపారాణి, అనురాధ, వెంకటేశ్వర్లు, యాదయ్య, రఘు,పాల్గొన్నారు.

కాన్షీరామ్ 89వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-నాంపల్లి

మాన్యశ్రీ కాన్షీరామ్ 89వ జయంతి ఉత్సవాలను బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు పల్లేటి వినోద్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ నాయకులు ఎదుళ్ల పృథ్వీరాజ్, మండల ఉపాధ్యక్షుడు జిల్లాగోని మహేష్, జనరల్ సెక్రటరీ నాంపల్లి సైదులు, కోశాధికారి పెరుమళ్ళ రాంబాబు, పల్లెటి హరిబాబు, పల్లేటి రాజు, పల్లెటి ఆంజనేయులు, పూదరి కృష్ణ, దామెర సాయికుమార్, కాశీ పాక మహేష్, బోడ మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించిన ఎమ్మెల్యే, సీపీఐ (ఎం) నాయకులు

నవతెలంగాణ -రామన్నపేట

లక్ష్మాపురం గ్రామ బీఆర్ఎస్ నాయకులు మారోజు అనంత చారి కూతురు, వెల్లంకి మాజీ ఎంపీటీసీ, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కూరెళ్ళ నరసింహ చారి మేనకోడలు భవ్య శ్రీ వివాహ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, నిదాన్ పల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, దుబ్బాక ఎంపీటీసీ సభ్యులు మాడూరి జ్యోతి రామచంద్రారావు, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు నీల దయాకర్ పున్న జగన్మోహన్, నీల ఐలయ్య, కునూరు ముత్తయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, శానగొండ రాము, తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సాగర్ పరిధిలో 507 మంది విద్యార్థులు హాజరుకావాల్సివుండగా 485 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిపార్ట్మెంట్ అధికారి కే.వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం నిర్వహించే సెకండ్ ఇయర్ ఇంటర్ పరీక్షకు 520 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు చీఫ్ సూపర్డెంట్ పాండయ్య ఉన్నారు.

మిర్యాలగూడ :ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాశారు. ఒక నిమిషం నిబంధన పెట్టడం వలన విద్యార్థులకు ముందుగానే పరీక్ష కేంద్రాలకు వచ్చారు. పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో పరీక్షలను ఆర్డిఓ చెన్నయ్య, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో డీఎస్పి వెంకటగిరి పరిశీలించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో ఒక్కొక్క సెట్టింగ్స్ కార్డును నియమించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నడిచాయి.

ఆర్థికసాయం అందజేత

పెద్దవూర :పెద్దవూర మండలం పాల్తీ తండ గ్రామంలో నిరుపేద గిరిజన కుంటుంబానికి చెందిన పాల్తీ దస్రు నాయక్ కూతురు లక్ష్మీ వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ బుధవారం తన వంతుగా 100 కిలోల బియ్యాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాణావత్ శ్రీను నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన మోర్చా కన్వీనర్ పాల్తీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ అంగోత్ సేవ, దేగావత్ రవిందర్, పాల్తీ రవీందర్, దేగావత్ జగన్, పాల్తీ రమేష్, పాల్తీ రాందాస్, పాల్తీ బాలు, పాల్తీ కృష్ణ, పాల్తీ మొయిలాల్, నెనావత్ పూలు, రఘు, జేత తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయించాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

పశు సంతతిని అభివృద్ధి పర్చుకోవడానికి గర్భ కోశ వ్యాధి నివారణ చేయించాలని మండల పశువైద్యాదికారి డాక్టర్ కేశవ్ అజ్మీర్ అన్నారు. బుధవారం మండలంలోని గోడుమడక గ్రామంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ బూడిద మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద హరికృష్ణ ప్రారంబించారు. శిబిరంలో 60 పశువులకు గర్భకోశ వ్యాధులు, ఇతర వ్యాధులకు వైద్యం చేసినట్టు పశు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యకమంలో చలకుర్తి పశువైద్యాదికారి డాక్టర్ నాగార్జున్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, యూత్ లీడర్ వీరబోయిన మల్లికార్జున్, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

మర్రిగూడ :మర్రిగూడ మండలం తూర్పు తండా అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల నిండే వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. ఈ కార్యకమంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, చిన్నారుల తల్లిదండ్రులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :మండలంలోని ఊరబావి తండాలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాబ్యాసం కార్యక్రమం చలకుర్తి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గౌసియాబేగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్న పిల్లలకు పలక బలపం పట్టక ముందు చేపట్టే ముఖ్యమైన కార్యక్రమం అక్షరాభ్యాసమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పార్వతి, ఆయా ఇంద్ర, స్కూల్ హెడ్మాస్టర్ ధనలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలి

నల్లగొండకలెక్టరేట్ :టీఎస్పీఎస్సీ ఉద్యోగాల పరీక్ష పేపర్ లీకేజ్‌కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, టీఎస్పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుద్యోగులు లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటూ ఉంటే నిరుద్యోగుల పొట్ట కొడుతున్న టీఎస్పీఎస్సీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహించిన చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డలు రాత్రనక, పగలనక కష్టపడి చదువుతూ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం లీకేజీల వ్యవహారం కొనసాగుతుందని, ఇది అత్యంత దౌర్భాగ్యకరమని పరిస్థితిని పేర్కొన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాలని, కారకులైన వారిని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సీపీ నాయకులు మామిళ్ల జానీయాదవ్, వరికుప్పల విష్ణు, వెంకన్న, శ్రీధర్, నవీన్, విష్ణు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సీడీపీ నిధులతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు

తిరుమలగిరి సాగర్ :మండలంలోని మెగ్యతండా గ్రామ పంచాయతీ ఆవాసగ్రామం భోజ్యతండ గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో గ్రామప్రజల తాగునీటి అవసరాలకోసం ఎమ్మెల్యే నోముల భగత్ సహకారంతో సీడీపీ నిధులు 5లక్షల రూపాయలతో నూతన పైపు లైన్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కేతావత్ సాజి భిక్ష్యానాయక్ బుదవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ బుజ్జి, ఇస్రియ, కిరణ్, శ్రీహరి, శ్రీరాం, పుల్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రం పరిశీలన

నార్కట్‌పల్లి:మండల పరిధిలోని చిన్న నారాయణపురం శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష కేందాన్ని తహసిల్దార్ పులి సైదులుగౌడ్ పరీక్షించారు. కేంద్రంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఆ సౌకర్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రమకు సూచించారు.